మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం..

సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

- మరోసారి కేసీఆరే సీఎం
- పదేళ్లలో తెలంగాణ అన్నిరంగాల్లోనూ పురోగతి సాధించింది
- 'ప్రజా ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలి
- ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 3 : ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాబోతోందని, కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి సీఎంగా మళ్లీ ప్రమాణం స్వీకారం చేస్తారని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుత పురోగభివృద్ధిని సాధించిందని గుర్తుచేశారు. కానీ ఆరు దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును ఆశీర్వదించేందుకు ఈ నెల 5న పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ కొత్తగూడెం రానున్నట్లు చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో ఆయన ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచీ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పడకముందు ఎలాంటి దుర్భర పరిస్థితులు ఎలా ఉండేవో, తెలంగాణ సాధించాక సీఎం కేసీఆర్ ఎంతటి అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణను సుభిక్షం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఢిల్లీ గులాములుగా ఉంటూ టిక్కెట్లు తెచ్చుకొని ఎన్నికల్లో పోటీ చేసేందుకు వస్తున్న వారిని ఓడించాలని, వారికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు విలువే రూ.80 వేల కోట్లని సాక్షాత్తూ పార్లమెంట్ చెబుతుంటే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మాత్రం అందులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వనమా వెంకటేశ్వరరావును మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు కొనేరు సత్యనారాయణ (చిన్ని), వేల్పుల దామోదర్, బాదావత్ శాంతి, మోరె భాస్కర్, బండి రాజుగౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా.. తొలిరోజు ఎనిమిది నామినేషన్లు

- ఖమ్మంలో మూడు, కొత్తగూడెం, పాలేరుల్లో రెండు, ఇల్లెందులో ఒకటి..
- పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట, సత్తుపల్లి, వైరా, మధిరల్లో నిల్

ఖమ్మం, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కీలక ఘట్టం మొదలైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలిరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా గొంటిమల్ల సాయికుమార్, కాటేపల్లి శైలజ నామినేషన్ దాఖలు చేశారు. పాలేరు నియోజకవర్గం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పసుపులేటి శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగా బుడగ జంగం సాయిలు నామినేషన్ వేశారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్క నామినేషను కూడా దాఖలు కాలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా శ్రీమండి ఉదయ్‌కుమార్, గుండపునేని సతీశ్ నామినేషన్లు దాఖలు చేశారు. ఇల్లెందు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పాలెబోయిన రవికుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ఒక్క నామిషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ ప్రక్రియ ఈనెల 10 వరకు కొనసాగుతుంది. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల దాఖలుకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు అభ్యర్థులు ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల్లో సంప్రదించవచ్చు. నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో కొందరు అభ్యర్థులు మంచిరోజు, ముహూర్తాలు చూస్తుండగా మరికొందరు పేరు బలం, సెంటిమెంట్ అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

- బీఆర్ఎస్ సొంత ఇల్లు.. కాంగ్రెస్ అద్దె ఇల్లు
- పార్టీలోకి వచ్చిన వారికి తగిన ప్రాధాన్యత
- గడప గడపకూ సంక్షేమ పథకాలు అందాయి
- ఎంపీ నామా నాగేశ్వరరావు

చండ్రుగొండ, నవంబర్ 3 : వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి శ్రీరామ రక్షగా నిలుస్తాయని ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం అయ్యన్నపాలెంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారికి గులాబీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. నవంబర్ 30 జరిగే ఎన్నికల్లో చంద్రుగొండ మండలం నుంచి 10వేల మెజార్టీ మెచ్చా నాగేశ్వరరావుకు రావాలన్నారు. బీఆర్ఎస్‌లో అత్యధికంగా యువకులు ఉన్నారని, వారే బీఆర్ఎస్ గెలుపునకు పునాదిరాళ్లు అని కొనియాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్లి భారీ మెజార్టీతో మెచ్చాను గెలిపించాలన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి ప్రజల పక్షాన ఉంటే బీఆర్ఎస్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలన్నారు. రైతుసంక్షేమ పథకాలను కేసీఆర్ ఏ విధంగా అమలు చేశాడో వివరించాలన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరకుళ్ల సత్యనారాయణ(వైస్ ఎంపీపీ), దామరచర్ల ఎంపీటీసీ సంగొండి వెంకటకుమారి, దామరచర్ల సర్పంచ్ ఇర్పా లక్ష్మిపతి, జిల్లా నాయకులు సంగొండి రాఘవులు, మల్లెంపాటి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ నామా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, నాయకులు ప్రజాప్రతినిధులు లంకా విజయలక్ష్మి, సయ్యద్ రసూల్, భూపతి రమేశ్, మేడా మొహన్‌రావు, నల్లమోతు వెంకటరమణ, సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, గాదె లింగయ్య, క్రిష్ణమూర్తి, చాపలమడుగు రామరాజు, గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్న పిచ్చయ్య, భూపతి శ్రీనివాసరావు, నరుకుళ్ల అప్పాజి, వాసు, మల్లెంపాటి నాగేశ్వరరావు, సంగొండి రాఘవులు, కఠారి రాజబాబు, తుతుక్క నాగమణి, దుంప సాయమ్మ, గుగులోత్ రమేశ్, గుగులోత్ ప్రవీణ్‌ప్రకాశ్, శ్రావణ్, శ్రీకాంత్, ఆంగోంతు శ్రీను, బానోత్ బీలు, సయ్యద్ గఫార్‌మియా, పాండ్ల అంజన్‌రావు, అనిల్, అనుమోలు హనుమంతరావు పాల్గొన్నారు.

రేపు కొత్తగూడేనికి సీఎం కేసీఆర్

ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీలు నామా, వద్దిరాజు

ప్రకాశం స్టేడియంలో పనులను పరిశీలిస్తున్న ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 5న నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ ఆదివారం కొత్తగూడెం రానున్నారు. ఇందుకోసం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సభను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులను, ఏర్పాట్లను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పరిశీలించారు. సభా వేదికను, సభకు వచ్చే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రగతిమైదాన్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను కూడా పరిశీలించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు అండగా సీఎం కేసీఆర్

ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరుగులేని మెజార్టీతో గెలిపించాలి

సింగరేణి ఓసీ-గని కార్మికులతో ఎమ్మెల్యే రేగా కాంతారావు

కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేగా

మణుగూరుటౌన్, నవంబర్03 : పారిశ్రామికంగా సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలన్నా, కార్మికుల కుటుంబాలు మరింత ఉన్నతస్థితికి చేరుకోవాలన్నా ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని, సింగరేణి కార్మికులకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం మణుగూరు ఏరియా ఓసీ-2 గని కార్మికులతో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సింగరేణి సంస్థలో కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా 15వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు గతంలో లేని విధంగా వాటా ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, అన్నివర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కేసీఆర్‌కు సింగరేణీయులు అండగా ఉండాలన్నారు. ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారుగుర్తకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు, ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు పూకంటి ప్రభాకర్‌రావు, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, అబ్దుల్ రవూఫ్, ఎస్‌వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616